మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



# భక్తి శ్రద్ధలతో బక్రీద్..

**ఈద్గాల వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు**

**ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లింలు**

**ఆయా నియోజకవర్గాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 17 ప్రభాతవార్త :** త్యాగానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండగ సోమవారం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల మైదానం సామూహిక ప్రార్థనలతో కిక్కిరిసిపోయింది. ప్రధాన రహదారిపై కూడా ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించగా మత గురువు ఇమామ్ బక్రీద్ పండగ ప్రాశస్త్యాన్ని, సమాజంలో నైతిక విలువలు, శాంతి సామరస్యాన్ని ప్రబోధించారు. తొమ్మిది రోజులపాటు ఉపవాస దీక్షలు చేపట్టి పండగ సందర్భంగా దీక్షలు విరమించారు. ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు వివిధ పార్టీల ప్రముఖ నేతలు, మాజీ మంత్రులు, మాజీ శాసనసభ్యులు పాల్గొని ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

**మహబూబ్‌నగర్‌లో...**

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు దగ్గర గల ఈద్గా వద్ద బక్రీద్ పండగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలనంతరం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ముస్లిం సోదరులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ షబ్బీర్ అహ్మద్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు మన్నె జీవన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, ఎన్‌పి వెంకటేష్, సత్తూరు చంద్రకుమార్‌గౌడ్, సిజె బెనహర్, ఫయాజ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నర్సింహులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మత్ అలీ, రాజేందర్‌రెడ్డి, బి. వెంకట్‌రెడ్డి, మక్సూద్ తదితరులు పాల్గొన్నారు.

**జడ్చర్లలో...**

ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదినం సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కొడుగల్ యాదయ్య శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి మారుపేరు బక్రీద్, ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే పర్వదినం బక్రీద్, త్యాగానికి భక్తికి, త్యాగ గుణానికి, ఉన్న దాంట్లో ఇతరులకు దానం చేయడంలో మరొకటి లేదని తృప్తి కోరే బక్రీద్ పర్వదినం సందర్భంగా బాదేపల్లి ఈద్గా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, రమేష్, పార్టీ నాయకులు ఉన్నారు.



మహబూబ్‌నగర్ ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి



శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి



జడ్చర్లలో పండగ శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీ వైస్ ఛైర్మన్ యాదయ్య

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి**

**గద్వాల్ ప్రతినిధి ,జూన్ 17 ప్రభాతవార్త:** బక్రీద్ పండుగా సందర్భంగా గోనుపాడు గ్రామంలో గద్వాల్ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు . ఈ సందర్భంగా గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని ముస్లిం సోదరులను అలింగనంచేసుకుని ఈద్ ముభారక్ తెలియజేశారు.5 లక్షల రూపాయలు ఈద్గా అభివృద్ధికి ప్రకటించి. గోనుపాడు గ్రామంలో ఈద్గా ఎమ్మెల్యేకి అవ్వ ఆత్మీయంగా పలకరించి తువాలతో సన్మానించారు .

**ఎమ్మెల్యే మాట్లాడుతూ .**

ముస్లిం సోదరీ ,సోదరీమణులకు బక్రీద్ పండగా శుభాకాంక్షలు తెలిపారు త్యాగ నిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం శుభాకాంక్షలు తెలిపారు . దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతి మానవుడు నిస్వార్ధ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందించాలనే సందేశ బక్రీద్ మనకు అందిస్తుందని అన్నారు .తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగా ద్వారా నేర్చుకోవాలని అన్నారు.

**మైనార్టీ సోదరుల దశాబ్దల కల ఈద్గా నిర్మాణం..**

కేసిఆర్ నాయకత్వంలో పూర్తి చేసుకోవడం జరిగినది అని తెలిపారు . అల్లా ఆశీస్సులతో గద్వాల్ నియోజవర్గం ప్రజలు, రైతులకు ,సకాలంలో వర్షాలు కురిసే ,సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అల్లాను కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ్, ఎంపీపీ విజయ్, వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్ నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు , దౌలు, రామకృష్ణ శెట్టి, జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు మాజీద్, గట్టు మండల సర్పంచులు సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయుడు, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు, ఉపాధ్యక్షులు ధర్మనాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అజయ్, నవీన్ రెడ్డి, వంట భాస్కర్, కురుమన్న, నర్సింహులు, విజయ్, గంట రమేశ్, మధు, సీతారాములు , దేవన్న, గాంధీ, మన్యం, ప్రవీణ్, వీరేష్, మహేశ్, నాయకులు, కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఈద్గా వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



పండగ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

## కర్ని శ్రీలింగమయ్య స్వామి ఉత్సవాలు ప్రారంభం

**మక్తల్,జూన్ 17 ప్రభాతవార్త :** మండలంలోని కర్నిలో వెలసిన శ్రీ లింగమయ్యస్వామి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని మేళతాళాలు, భక్తుల ఆనందోత్సవాల మధ్య ఊరేగింపు నిర్వహించారు. అనంతరం భక్తులు, గ్రామస్తులు కృష్ణానదికి కాలినడకన వెళ్లి పవిత్ర జలాలను తీసుకువచ్చి స్వామివారికి పుష్కర స్నానం చేయించారు. ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన కాగుల సమర్పణ కార్యక్రమం మంగళవారం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలిరానున్న అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు గ్రామపెద్దలు తెలిపారు.



స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

## చదువుతోనే భవిష్యత్తు మీదే

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**ముదిరాజ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు అందజేత**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 17 ప్రభాతవార్త :** చదువుకుంటే భవిష్యత్తు మీదే అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గంజి లింగయ్య కన్వెన్షన్ సెంటర్‌లో సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా ముదిరాజ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రతిభా పురస్కారాలను అందించేందుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించడం ఆనందంగా ఉందని అన్నారు. విద్యమీద తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆయన చెప్పారు. ఇక విద్యకోసం దూర ప్రాంతాలకు పోవాల్సిన అవసరం లేదని, భవిష్యత్తులో ఇంజనీరింగ్, లా కళాశాలలతో పాటుగా సాంకేతిక శిక్షణ ఇప్పించే కేంద్రాలు కూడా మన ప్రాంతానికి వస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన పిల్లలను మంచి స్థితిలో ఉన్న ఉద్యోగులు, విద్యార్థులను దత్తత (మెంటర్) తీసుకుని వారిని ప్రోత్సహించడం ఎంతైనా అవసరమని ఆయన కోరారు. ఆ భగవంతుడు మన మహబూబ్‌గర్ వారికి ఎప్పుడూ చదువుల తల్లి సరస్వతి అండగా ఉంచారని ఆయన చెప్పారు. అనంతరం విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో ఎన్‌పి వెంకటేష్, లక్ష్మణ్ యాదవ్, మైత్రి యాదయ్య, డా. శ్రీనివాస్‌రాజు, ఎన్. శ్రీనివాసులు, మెట్టుకాడి శ్యాంసుందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే



## రంగంలోకి కలెక్టర్...

**డబుల్ బెడ్‌రూం గృహాల కాలనీ పరిశీలించిన బి.విజయేందిర బోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 17 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా డబుల్ బెడ్‌రూమ్ వ్యవహారాలపై రంగంలోకి కలెక్టర్ దిగారు. గత కొంతకాలంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల వ్యవహారంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు వెలుగు లోకి రావడం తో కలెక్టర్ రంగంలోకి దిగారు. మహబూబ్‌నగర్ పట్టణం మౌలా లి గుట్టవద్ద నిర్మించి న డబుల్ బెడ్‌రూం ఇండ్ల కాలనీని సోమవారం జిల్లా కలెక్టర్ బి.విజయేందిర బోయి పరిశీలించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల కాలనీలో నిర్మించిన 672 డబుల్ బెడ్‌రూం గృహాల కాలనీ, డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించి గృహ నిర్మాణ శాఖ ఈఈని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహబూబ్‌నగర్ పట్టణంలో మౌలాలి గుట్ట వద్ద ప్రశాంత వాతావరణంలో జి+2లో 28 బ్లాక్‌లలో 672 డబుల్ బెడ్‌రూం గృహాలను గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ విభాగం ద్వారా నిర్మించారు. ఫ్లోర్‌కు 8 డబుల్ బెడ్‌రూంల చొప్పున ఒక బ్లాక్‌లో 24 గృహాలు నిర్మించారు. మొదటి దశలో 588, రెండవ దశలో 84 మొత్తం 672 డబుల్ బెడ్ రూంలను నిర్మాణం చేసినట్లు గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వైద్యం భాస్కర్ కలెక్టర్‌కు వివరించారు. 672 గృహాలలో 588 గృహాలు లబ్దిదారులకు కేటాయింపు చేసినట్లు, హ్యాండోవర్ చేయా ల్సి ఉందని తెలిపారు. డబుల్‌బెడ్‌రూం కాలనీలో 7 కోట్ల 85 లక్షల 27 వేల రూ పాయలతో మౌలిక సదుపాయాల కల్పనకు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు ఆయన వివరించారు. ఇందులో విద్యుత్ సరఫరాకు పోల్స్, విద్యుత్ లైన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు 69లక్షల 30వేల రూపాయలు 4కోట్ల 86 లక్షల 10 వేల రూపాయలతో త్రాగునీటి సరఫరాకు, ఒకకోటి 76లక్షల18 వేల రూపాలతో మురుగునీటి పారుదలకు, అంతర్గత రహదారులకు 53 లక్షల 69 వేల రూపాయల అంచనాతో ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్‌తో గృహనిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వైద్యం భాస్కర్, ఏఈ విజయ్‌కుమార్‌లు ఉన్నారు.



డబుల్ బెడ్‌రూం సముదాయాల వద్ద కలెక్టర్, విజయేందిరబోయి

## బక్రీద్ పండగ త్యాగానికి ప్రతీక..

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి జూన్ 17 ప్రభాతవార్త :** బక్రీద్ పండగ త్యాగానికి ప్రతీక అన్ని జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. సోమవారం బక్రీద్ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించిన అనంతరం చిన్నారెడ్డి, జడ్పిచైర్మన్ లోక్‌నాథ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్తల అచంచలమైన త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచి పెట్టడాన్ని మించిన దాతృత్వం మరోకటి లేదన్న స్ఫూర్తిని చాటిచెపుతోందని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఈద్గా దగ్గర ప్రార్థనలు చేస్తున్న ముస్లీం సోదరులు



ఈద్గా దగ్గర ముస్లింల సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లెల చిన్నారెడ్డి

## త్యాగానికి ప్రతిరూపమే బక్రీద్ : మఖ్తల్ ఎమ్మెల్యే

**ఆత్మకూర్ జూన్ 17 ప్రభాతవార్త :** దేశావ్యాప్తంగా ముస్లిం సోదరులు జరుపుకునే బక్రీద్ పండుగ తాగ్యనికి ప్రతి రూపంగా ఉంటుందని మఖ్తల్ నియోజవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అన్నారు సోమ వారం రోజు బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఆత్మకుర్ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు కలిసి ప్రతి ఒక్కరికి బక్రీద్ పండుగ శుభాకంక్షలు తెలియజేసి కలిసిమెలిసి ఐక్యమత్యంగా పండుగలో నిర్వహించుకొవాలని ఎమ్మెల్యే అన్నారు త్యాగానికి ప్రతిరూపంగా భావిం చే బక్రీద్ పండుగను సమాజంలోని ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలిగి ముస్లిం సోదరులు పండుగ నిర్వహించుకొవాలని ఆయన విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీలకు అండగా ఉంటుందని ఈ విషయాన్ని ముస్లిం సోదరులు దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో తగిన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు ముస్లిం సోదరులు జరుపు కునే బక్రీద్ పండుగ సందర్భంగా ఆత్మకూర్ సిఐ మహేష్ కుమార్ ఎస్సై నరేందర్ పట్టణంలో ప్రత్యే క ఏర్పాట్లు చేసి సోదర భావంతో మెలిగేందుకు తమ వంతు ప్రయత్నాలు చేయడానికి ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ మఖ్తల్ నియోజకవర్గం రహమతుల్లా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసి రాజు యాదవ్ ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ఆత్మకూర్ మాజి ఉపసర్పంచ్ గంగాధర్ కాంగ్రెస్ నాయకులు నల్లగొండ శ్రీనివాసులు ఎస్టిడి శ్రీనివాసులు గడ్డం శ్రీనివాస్ యాదవ్ వెంకటన్న తదితరులతో పాటుగా పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆత్మకూరులోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు కలిసి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

## రైతన్నలు తొందరపడి వరినారు పోసుకోవద్దు

**బిజినేపల్లి, జూన్ 17 ప్రభాతవార్త :** తెలంగాణ సోనా వరి (ఆర్ఎన్ఆర్ 15048) రకాన్ని వానాకాలంలో సాగు చేసేటప్పుడు జూన్‌లో నారు పోసుకోకూడదని ప్రొ॥ జయశంకర్ దక్షిణ తెలంగాణ వ్యవసాయ పరిశోధన సానం సహా పరిశోధన సంచాలకుడు డా. మల్లారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. జూన్‌లో నారు పోసుకుంటే పంటకాలం పెరగడంతో పాటు పైరు ఏపుగా పెరిగి పడిపోవడానికి ఆస్కారం ఉంటుందన్నారు. రైతులు జులై మొదటి వారంలో నారు పోసుకోవడంతో పాటు నత్రజని ఎరువులను కూడా సిఫారసు చేసిన మేరకు మాత్రమే వినియోగించాలని పేర్కొన్నారు. తెలంగాణ సోనా రకం ఎక్కువ మంది రైతులు సాగు చేస్తుండడంతో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే ఉద్దేశంతో గతేడాది 8వందల క్వింటాలు, ఈ ఏడాది వెయ్యి క్వింటాళ్లు ఆర్ఎన్ఆర్ 15048 రకం విత్తనాన్ని అందించినట్లు తెలిపారు.


పరిశోధన సంచాలకుడు డా. మల్లారెడ్డి

## 123వ రోజు కొనసాగుతున్న దీక్ష

**రేవల్లి జూన్ 17 ప్రభాతవార్త :** రేవల్లి మండల పరిధిలోని బండరాయిపాకుల గ్రామం శ్రీ ఏదుల వీరాంజనేయ ప్రాజెక్టులో బండరాయిపాకుల, కొంకలపల్లి 2015 లో ముంపునకు గురయింది కొందరికి పునరావసం డబ్బులు రాలేదు. ముగ్గురికి సంవత్సరాలు గడుస్తున్నా పరిహారం అందలేదు. 123 రోజుల నుంచి దీక్ష చేస్తున్న అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని అధికారుల తీరుకు నిరసనగా బాధితులు దీక్ష 123 రోజుకు చేరింది. స్పందించడం లేదని వ్యక్తం చేస్తున్నారు. దీక్ష చేస్తూ వారి నిరసనను తెలియజేశారు. అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించమని అన్నారు. నెలలు గడుస్తున్నా మాకు పునరావాసం డబ్బులు, కొత్త గ్రామంలో దొంగల బెడద ఉందని మాకు భద్రత కల్పించాలని వారు కోరారు. అధికారులు స్పందించే వరకు దీక్ష విరమించేది లేదని అవసరమైతే దేనికైనా ముందుకు పోతానని సుకుమార్ రెడ్డి అన్నారు. ఒక టోకెన్ నెంబర్ ఇచ్చారు. కానీ ఎలాంటి నష్టపరిహారం నగదును ఖాతాలో జమ్మ చేయలేదని అన్నారు. నష్టపరిహారం డబ్బులు ఇవ్వాలని, అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాడు.

## బాధిత కుటుంబానికి సహచరుల చేయూత

**పాన్‌గల్ జూన్ 17 ప్రభాతవార్త :** మండల పరిధిలోని కేతేపల్లి గ్రామానికి చెందిన బ్రహ్మానంద రెడ్డి కొన్ని రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబానికి బ్రహ్మానంద రెడ్డి సహచరులు (1994-95 బ్యాచ్) అండగా నిలిచి చేయూతను అందించారు సోమవారం కేతేపల్లి గ్రామంలో బ్రహ్మానంద రెడ్డి కుటుంబ సభ్యులకు సహచరులు 58 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో బ్రహ్మానంద రెడ్డి పిల్లల చదువులకు అయ్యే కర్చులతో పాటు ఎలాంటి ఆపద కలిగిన వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు ఆర్థిక సహాయం అందించిన వారిలో సిఐ నరసింహ, సిపిఓ సురేందర్, లిటిల్ స్టార్ స్కూల్ ప్రిన్సిపల్ ఆంజనేయులు ఉన్నారు కార్యక్రమంలో హనుమంత్ రెడ్డి, బంగారు షాప్ నాగరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ బీరయ్య, విష్ణు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల్ ప్రతినిధి ,జూన్ 17 ప్రభాతవార్త:** సోమవారం గద్వాల్ జిల్లా కేంద్రంలోని రూలర్ పోలీస్ స్టేషన్ సమీపంలో నూతన శ్రీ శివ సాయి మోటార్స్ ట్రాక్టర్ షోరూం ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యేకి షోరూం యజమాని శ్రీనివాస్ రెడ్డి శాలువా కప్పి పుష్ప గుచ్చం ఇచ్చి ఘనంగా సత్క రించారు . ఎమ్మెల్యే చేతుల మీదుగా మొట్ట మొదటి ట్రాక్టర్‌ను కొనుగోల చేసిన వారికి తాళం చెవి ని అందచేశారు .హార్థిక శుభాకాంక్షలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు ,ఎంపీపీ విజయ్ . కౌన్సిలర్ దౌలు, మజీ ఛైర్మన్ జి.వేణుగోపాల్ ,గట్టు మండల సర్పంచులు సంఘం మాజీ అధ్యక్షుడు హనుమంతు నాయుడు ,గద్వాల్ టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు , ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింహులు గంట రమేష్ ,విజయ్ ,మధు ,వెం కటస్వామి ,గాంధీ , వీరేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .



## 1000 బీడీలకు రూ.235 చెల్లించాలి

**చిన్నచింతకుంట,జూన్ 17 ప్రభాతవార్త :** బీడీ యాజమాన్యంతో కార్మిక సంఘాల ప్రతినిధులకు జరిపిన దశల వారి చర్చల్లో 1000 బీడీలకు పిఎఫ్‌తో కలుపుకుని రూ. 235 చెల్లించాలని ఇరు వర్గాల మధ్య ఒప్పందం జరిగింది. చట్ట ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేయగా మరొకసారి చర్చిస్తామని బీడీ యాజమాన్యాలు చర్చలను వాయిదా వేశారు. బీడీ యాజమాన్యాలు చర్చలను వాయిదా వేశారు. బీడీ యజమానులు బీడీ కార్మికులకు పెంచిన కూలీ రూ. 235గాను రూ. 230 చెల్లిస్తున్నట్లు వివిధ కార్ఖానాల్లో కార్మికులు మా దృష్టికి తీసుకురావడం జరిగింది. బీడీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. యాదగిరి తెలిపారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఒప్పందానికి విరుద్ధంగా రూ. 230 ఇవ్వడం సరైంది కాదని ఆయన అభిప్రాయం తెలిపారు. గతంలో పీఎఫ్ కలుపుకుని పీఎఫ్ లేని కార్మికులకు కూడా సమాన వేతనం ఇచ్చారు. ప్రస్తుతం పిఎఫ్ లేని కార్మికులకు రూ. 240 ఇచ్చి వేతనం లోంచి ఐదు రూపాయలు కోత చేయడాన్ని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. గ్రాట్యుటీ కూడా చట్ట ప్రకారం బీడీ కార్మికులందరికి అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీడీ కార్మిక సంఘం నేతలు పాల్గొన్నారు.




## దేవాలయంలో చోరీకి ప్రయత్నించిన వ్యక్తిపై కేసు నమోదు

**మహ్మదాబాద్,జూన్ 17 ప్రభాతవార్త :** మండల పరిధిలో వెంకటరెడ్డి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున ఐదున్నర గంటలకు గ్రామంలో గల శివాలయంలో అదే గ్రామానికి చెందిన అరవ వెంకటయ్య అనే వ్యక్తి గుడిలో దొంగతనం చేయడానికి ప్రయత్నించగా అతనిని గ్రామస్తులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి దరఖాస్తు ఇవ్వగా దొంగతనానికి ప్రయత్నించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

**మక్తల్,జూన్ 17 ప్రభాతవార్త :** త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండగను పురస్కరించుకుని మక్తల్ పట్టణంలో ముస్లిం సోదరులు సోమవారం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఈద్గా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించి, ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.


ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

# ఘనంగా బక్రిద్ పండుగ వేడుకలు..

**- ముమ్మరంగా ఖుర్బానీలు - ముస్లింసోదరులతో కిటకిటలాడిన ఈద్గాలు(ప్రార్థన స్థలాలు)**

**దేవరకద్ర,జూన్ 17 ప్రభాతవార్త:** దేవరకద్ర లో సోమవారం బక్రిద్ (ఈద్-ఉల్-అజహా)పండుగ వేడుకలను ముస్లింసోదరులు ఘనంగా జరుపుకొన్నారు.ముస్లింసోదరులు ప్రతి ఏడాది బక్రిద్ పండుగను అత్యంత ఘనంగా నిర్వహిస్తారు.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ బక్రిద్ పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించి ముస్లింసోదరులు ఊరేగింపుగా ప్రార్థనా స్థలాల వద్దకు వచ్చి పండుగ నమాజును చదివారు. రెండు రకాతుల ప్రత్యేక నమాజు చేసిన తరువాత ఖుద్బాను విని తరించారు. మత పెద్దలు పండుగ విషిష్ఠతను వివరించారు. అనంతరం కులమతాలకు అతీతంగా ఆలింగన చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.ఇళ్ళ వద్దకు వచ్చి తీపి వంటకాలను ఆరగించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజాప్రతిధులు నాయకులు ఈద్గా వద్దకు వచ్చి ముస్లింసోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని ముస్లింసోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గొర్రెపొట్టేళ్ళను ఆల్లా మార్గంలో ఖుర్బాని ఇచ్చారు. అనాదిగా ఈ సాంప్రదాయంగా అనవాయితీగా వస్తుంది.అందులో భాగంగానే ముస్లింసోదరులు ఈ ఖుర్బానీలు ఇచ్చారు.


దేవరకద్రలోని ఈద్గాలో ఖుద్బావింటున్న ముస్లింసోదరులు


దేవరకద్రలోని ఈద్గాలో ఖుద్బావింటున్న ముస్లింసోదరులు

**కౌకుంట్ల,కోయిల్‌సాగర్,చౌదర్‌పల్లిలలో..**

దేవరకద్ర మండలంలోని కౌకుంట్ల,కోయిల్‌సాగర్, చౌదర్‌పల్లి,బస్వాపూర్,పుట్టపల్లి గ్రామాలలో కూడ సోమవారం బక్రిద్ (ఈద్-ఉల్-అజహా)పండుగ వేడుకలను ఆయా గ్రామాలలో ముస్లింసోదరులు ఘనంగా జరుపుకొన్నారు.ఈ సందర్భంగా ఈద్గాల వద్దకు వచ్చి ప్రజాప్రతినిధులు,నాయకులు వచ్చి ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.


పండుగ శుభాకాంక్షలు తెలుపుకొంటున్న చిన్నారులు

# భక్తి శ్రద్ధలతో ఈద్ ఉల్ అజహా..

**ఉప్పునుంతల,జూన్ 17 ప్రభాతవార్త :** త్యాగానికి ప్రతీక బక్రీద్ పండగను మండలంలోని ముస్లిం సోదరులు సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామాల ముస్లిం సోదరులు పవిత్ర స్నానాలు ఆచరించి షీర్‌కుర్మా ఆరగించి ఊరేగింపుగా అల్లాహ్ హు అక్బర్ తక్బీర్ పఠించి ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక నమాజులు చేశారు. మండల కేంద్రమైన ఉప్పునుంతలలో స్థానిక మజీద్ ఇమామ్ అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పండుగ నమాజులను చేశారు. త్యాగానికి మరో రూపమైన బక్రీద్‌ను ఇస్లాం బోధలకు అనుగుణంగా ఖుర్బానీ ఇచ్చి దైవ కృపకు పాత్రులు కావాలన్నారు. అనంతరం ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అల్లాను వేడుకున్నారు. అనంతరం ముస్లిం సోదరులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి ఈద్గా వద్దకు వచ్చి ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పారు. మండలంలోని పెనిమిళ్ల, వెల్టూరు, సదగోడు, మర్రిపల్లి, ఉప్పరిపల్లి తదితర గ్రామాలలో ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు నమాజు చేశారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు మన్సూర్‌ఖాన్, బషీర్, అబ్బు బకర్‌అలీ బెక్, ఉస్మాన్, ఇబ్రహీం, నజీర్, పాష, రజాక్, చాంద్‌పాషా, ఇస్మాయిల్, సయ్యద్ కాశీం, కొత్త అచ్యుతారెడ్డి, ఎస్సీ సెల్ మండల నాయకులు సిహెచ్ శ్రీనివాసులు, మేకల రామచంద్రం, మడ్డి తిరుపతయ్యగౌడ్, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఉప్పునుంతలలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులను ఆలింగనం చేస్తున్న ప్రజాప్రతినిధులు

**ప్రత్యేక ప్రార్థనల నడుమ బక్రీద్**

**బిజినేపల్లి,జూన్ 16 ప్రభాతవార్త :** త్యాగ నిరతికి, అల్లాహ్‌పై విశ్వాసానికి ప్రతీకగా బక్రీద్ పండగను ముస్లింలు సోమవారం ప్రత్యేక ప్రార్థనల నడుమ ఘనంగా జరుపుకున్నారు. పండల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు ఈద్గాహ్‌లకు వెళ్లి ఈద్ నమాజ్ చేయడంతో పాటు మతపెద్దలు, మౌలానాలు ప్రత్యేక ప్రార్థనలు విన్నారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. అనంతరం ఖబ్రస్థాన్‌లోని తమ పూర్వీకుల సమాధుల వద్ద ప్రార్థనలు చేశారు. బక్రీద్ సందర్భంగా తాహతు కలిగిన వారు పొటేళ్లను ఖుర్బానీ పంచిపెట్టారు. ఆయా గ్రామాల్లోని రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు ముస్లింలకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.

**భూత్పూర్‌లో భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు..!!**

**భూత్పూర్,జూన్ 17,ప్రభాతవార్త :** ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే బక్రీద్ పండుగ వేడుకలు సోమవారం భూత్పూర్‌లో ముస్లింలు ఎంతో ఘనంగా నిర్వహించారు.ముస్లిం సోదరులు పట్టణానికి సమీపంలోని ఈద్గా వద్ద ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు.ప్రార్థనలు జరిపే ఈద్గా వద్దకు భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్,మాజీ ఎంపిపి సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్,బాదేపల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సత్తూర్ నారాయణగౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ గడ్డం రాములుతో పాటు మైనార్టీ నాయకులు మొహ్మద్ సాధిక్,మొహ్మద్ ఆహ్మద్,మొహ్మద్ ఖదీర్, మొహ్మద్ ఖాదర్,మొహ్మద్ జహంగీర్,మొహ్మద్ ముస్తాఖ్ ఇతర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.ప్రార్థనల అనం తరం ముస్లిం సోదరులు, ప్రజాప్రతినిధులు పరస్పరం ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెల్పుకున్నారు.


భూత్పూర్‌లో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

**త్యాగానికి ప్రతీక బక్రీద్...**

**పాన్‌గల్ జూన్ 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు ఉదయం గ్రామ సమీపంలోని నమాజ్ కట్టపై ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు అనంతరం స్థానిక మసీద్ వద్ద ఒకటి నొకరు పాలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కాంగ్రెస్ నాయకులు రాము యాదవ్ ముస్లిం సోదరులను కలిసి వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కేతేపల్లి ,బుసిరెడ్డిపల్లి, షాగాపూర్ తదితర గ్రామాలలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను జరుపుకున్నారు.

**ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు**

**ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన జడ్పిటిసి, డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్**

**శ్రీరంగపురం జూన్ 17 ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సోమవారం బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లిం మైనారిటీ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ఊరేగింపుగా మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్దనలు చేశారు. శ్రీరంగాపురం జడ్పిటిసి, వనపర్తి జిల్లా డిసిసి అధ్యక్షులు ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు జరుపుకుంటరన్నారు. త్యాగనికి బక్రీద్ పండుగ నిదర్శనమని, దనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేష్వాలకు అతీతంగా మైనారిటీలందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం, సేవాగుణం అలవర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఈద్గా దగ్గర ముస్లిం ప్రత్యేక ప్రార్ధన అనంతరం ఆలింగనం చెసుకొని వారికి పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


ఈద్గా వద్ద పరస్పరం బక్రీద్ శుభాకాంక్షలు తెల్పుకుంటున్న ముస్లింలు,ప్రజాప్రతినిధులు


ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలపుతున్న జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్


బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గా దగ్గర ఉన్న ముస్లిం సోదరులు

**ఘనంగా బక్రీద్ రంజాన్ పండుగ**

**రేవల్లి జూన్ 17 ప్రభాతవార్త :** రేవల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని, నాగపూర్, తలుపునూరు, రేవల్లి, చెన్నారం, పలు గ్రామాలలో ముస్లింలు బక్రీద్ వేడుకలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తలుపునూరు గ్రామంలో ముస్లింలు ఉదయం ఈద్గా వద్దకు చేరుకొని ప్రార్థనలు చేశాడు. అనంతరం ముస్లిం సోదరులు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలలిపారు. వారికి ముస్లిం సోదరులు విందు ఏర్పాటు చేశాడు. ఈ కార్యక్రమంలో ఎండి ఖాజా, అబ్బాస్, షాలు, అజీమ్ షఫీ, తలుపునూరు లో మైనార్టీ కమిటీ అధ్యక్షులు జలీల్ ఉపాధ్యక్షులు అల్తాఫ్ సెక్రటరీ కాజా, ఉచిత పెద్దలు ఆరీఫ్ రహీం భాష షబ్బీర్ మైనుద్దీన్ రఫీ ఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా వద్ద ముస్లిం సొదరులకు బక్రీదు పండుగ శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్

**గద్వాల్ ప్రతినిధి జూన్ 17 ప్రభాతవార్త :** గద్వాల్ జిల్లా కేంద్రంలోని ప్రధాన ఈద్గా వద్ద బక్రీద్ పండుగా సందర్భంగా ముస్లిం సోదరులకు కాంగ్రెస్ నాయకులు ,మున్సిపాల్ చైర్మన్ కేశవ్ శుభాకాంక్షలు తెలిపారు .గద్వాల్ మున్సిపాల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ హాజరై ముస్లిం ,మైనారిటీ సోదర సొదరిమనులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెడ్పి చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల్ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య తరపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు .అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లిం , మైనారిటీ సోదరులకు అల్లాహ్ ఆశీస్సులతో ఎప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాం క్షించారు . కాంగ్రెస్ ప్రభుత్వం తరపున అందరికీ అందుబాటులో ఉండి ప్రభుత్వం తరవున అందరికీ అందరికీ అందుబాటులో ఉండి ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమం అభివృద్ధి పథకాలను ప్రతిఒక్కరికి అందేలా కృషి చేస్తామన్నారు .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధు సూదన్ బాబు ,మహ్మద్ ఇసాక్, అమరావాయి కృష్ణారెడ్డి ,లత్తిపురం వేంకట్రామిరెడ్డి ,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ ,డిటిడిసి నర్సింహులు ,యూసఫ్,జాంపల్లి వెంకటేశ్వర రెడ్డి, సీసాల వెంకట్ రెడ్డి కౌన్సిలర్లు శ్రీమన్నారయణ,టి.శ్రీనివాసులు ,మహేష్ ,పూదూర్ ,కృష్ణ, కొటేష్ ,డిఆర్ ,గువ్వల గోపాల్ ,బంగి సుదర్శన్ ,రాము యాదవ్ , కౌసర్ బేగ్, మోహన్ యాదవ్ ,కలీం ఇక్బాల్ తదితరులు ఉన్నారు .


ఈద్గా వద్ద ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ కేశవ్ కాంగ్రెస్ నాయకులు

## హోటల్ బిల్లు కట్టమన్నందుకు దాడి

### పోలీసులకు ఫిర్యాదు చేసిన హిల్‌పార్కు హోటల్ యాజమాన్యం

**బాలానగర్,జూన్ 17 ప్రభాతవార్త :** బాలానగర్ మండల కేంద్రంలోని హిల్‌పార్కు రెస్టారెంట్‌లో ఆదివారం రాత్రి భోజనం చేసినందుకు బిల్లు కట్టాలని హోటల్ సిబ్బంది సదరు వ్యక్తులకు సూచించగా, నిరాకరించడమే కాకుండా వారిపై దాడులకు పాల్పడ్డారని బాలానగర్ ఎస్సై తిరుపాజి తెలిపారు. సోమవారం ఈ మేరకు దాడి చేసిన నలుగురిలో సభావత్ శ్రీనివాస్‌నాయక్, భాస్కర్ నాయక్, రమేష్‌లను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. దాడి చేసిన మరొక వ్యక్తి మహేష్ పరారీలో ఉన్నారని వెల్లడించారు. వీరిపై హోటల్ యజమాని జావేద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని వెల్లడించారు. కోర్టు తీర్పును బట్టి వ్యక్తులపై చర్యలు ఉంటాయని వెల్లడించారు.

## ఆదర్శం ఝాన్సి లక్ష్మీబాయి


ఝాన్సి లక్ష్మీబాయి వర్థంతి నిర్వహిస్తున్న సంస్కార భారతి సభ్యులు

**జడ్చర్ల,జూన్ 17 ప్రభాతవార్త :** జడ్చర్ల పట్టణంలో సోమవారం సంస్కార భారతి ఆధ్వర్యంలో అనురాగిణి ఆశ్రమంలో ఝాన్సి లక్ష్మీబాయి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఝాన్సి లక్ష్మిబాయిని స్ఫూర్తి ఆమె జీవిత చరిత్రను వివరించారు. విద్యార్థులోని దేశభక్తిని పెంపొందిస్తూ దేశ నాయకులు చరిత్ర వివరాలు విద్యార్థులు తెలుసుకోవాలని దేశ నాయకులను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థుల్లోని ప్రతిభ నిరూపించుకుని ఇష్టపడి చదివితే లక్ష్యం దిశగా ముందుకు వెళ్తారన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయురాలు భువనేశ్వరి, సంస్కార భారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్

- ఈద్గాల వద్ద ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు
- ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్న ముస్లిం సోదరులు



ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

**చిన్నచింతకుంట,జూన్ 17 ప్రభాతవార్త:** త్యాగానికి, సత్యానికి బక్రీద్ పండగ ప్రతీకగా నిలుస్తుందని ముస్లిం మత పెద్దలు బోధించారు. సోమవారం బక్రీద్ పండగను పురస్కరించుకుని మండలంలోని ఆయా గ్రామాలలో ముస్లిం సోదరులు తమ ఈద్గాల వద్ద చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పవిత్ర గ్రంథం ఖురాన్‌లోని అల్లా బోధించిన సమానత్వం, సోదం భావాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని మతపెద్దలు తెలిపారు. మండల కేంద్రంలోని అహ్మదీయ, మహ్మదీయ ముస్లిం సోదరులు తమ ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తమ పూర్వీకుల సమాధుల వద్ద ప్రార్థనలు చేశారు. స్థానిక ఎస్సై ఆర్. శేఖర్ ముస్లిం సోదరులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.



**వెల్దండ, జూన్17 ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీకగా పండుగలు నిర్వహించుకోవాలని ఎస్ఐ రవి, సింగిల్‌విండో డైరెక్టర్ మట్టవెంకటయ్యగౌడ్‌లు పేర్కొన్నారు. సోమవారం వెల్దండ మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదిన వేడుకలను నిర్వహించుకున్నారు. ఈద్గాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినం యొక్క ప్రత్యేక నమాజ్‌ను గావించారు. మండల కేంద్రంలో ఈద్గా వద్ద ఎస్ఐ రవి, సింగిల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్‌లు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కుల, మత బేదాలు లేకుండా శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకొని శాంతిని నెలకొల్పలాన్నారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని, ముస్లిం సోదరులకు పండగకు ఎవ్వరు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్ధని సూచించారు. ఈద్గాలు, మసీద్‌ల వద్ధ పోలీసు బందోబస్తులు నిర్వహించిపండుగ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.

**జడ్చర్లలో:** ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదినం సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ కొడుగల్ యాదయ్య శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి మారుపేరు బక్రీద్, ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే పర్వదినం బక్రీద్, త్యాగానికి భక్తికి, త్యాగ గుణానికి, ఉన్న దాంట్లో ఇతరులకు దానం చేయడంలో మరొకటి లేదని తృప్తి కోరే బక్రీద్ పర్వదినం సందర్భంగా బాదేపల్లి ఈద్గా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, రమేష్, పార్టీ నాయకులు ఉన్నారు.

# ఛైర్మన్‌గిరి ఎవరికి దక్కునో...!?

## ఎమ్మెల్యే చుట్టూ ఆశావాహుల ప్రదక్షిణలు



శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయం

**చిన్నచింతకుంట, జూన్ 17 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని అతి ప్రాచీన పుణ్యక్షేత్రాలలో ఒక్కటైన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థాన ఛైర్మన్ గిరి ఎవరికి దక్కునో అంటూ జిల్లా ప్రజలు చర్చించుకుంటున్నారు. చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామ సమీపంలో గల సప్తగిరులలో శ్రీ కురుమూర్తి స్వామి కాంచన గుహలో వెలిశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం దేవస్థాన పాలక కమిటీలను రద్దు చేసింది. మరల నూతన పాలకవర్గాన్ని ఏర్పాటు చేసేందుకుగాను ఈ నెల 6న దేవాదాయ, ధర్మాదాయ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో శ్రీ కురుమతి దేవస్థాన ఛైర్మన్ పదవి కోసం చాలామంది ఆశావాహులు ఎదురు చూస్తున్నారు. ప్రధానంగా చిన్నచింతకుంట, కౌకుంట్ల, మదనాపూర్ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు ఆలయ ఛైర్మన్‌గిరి కోసం ఎమ్మెల్యే చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారని సమాచారం. శ్రీ కురుమూర్తి స్వామి ధర్మకర్తల మండలం ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటివరకు రెడ్డి సామాజిక వారికి ఎక్కువ మార్లు ఛైర్మన పదవి చేపట్టారు. ఈ సారి బిసి సామాజిక వర్గానికి ఛైర్మన్ పదవికి అవకాశం కల్పిస్తే బాగుంటుందని జిల్లా ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా శ్రీ కురుమన్నస్వామి ఛైర్మన్‌గిరి ఎవరిని వరిస్తుందోనని జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఆధ్యాత్మిక చింతనతో పాటు శ్రీ కురుమూర్తి క్షేత్ర అభివృద్ధికి పాటుపడే వారికి ఛైర్మన్‌గిరి పదవి కట్టబెడితే ఏబాగుంటుందని భక్తులు కోరుతున్నారు.

# కుక్కల దాడిలో గొర్రె పిల్లలు మృతి

## సుమారు ఐదు లక్షల ఆస్తినష్టం..

## లబోదిబోమంటున్న గొర్రెల కాపరులు

**చిన్నచింతకుంట,జూన్ 17 ప్రభాతవార్త :** గొర్రె పిల్లలపై కుక్కలు దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెంది న ఘటన పర్దీపూర్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామ స్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెంది న గొర్రెల కాపరులు పూజారి శ్రీశైలం 25 గొర్రె పిల్లలు, కావలి చంద్రప్ప, పూజారి చెవిటి మల్లప్పలకు చెందిన 50 గొర్రె పిల్లలను వలవేసి ఉంచి తమ గొర్రెలను మేతకు తీసుకెళ్లారు. ఈ గొర్రె పిల్లలపై కుక్కలు దాడిచేసి చంపేశాయని గొర్రెల కాపరులు కన్నీటి పర్యంతమయ్యారు. కుక్కల దాడిలో చనిపోయిన 75 గొర్రెపిల్లల విలువ సుమారు రూ. 5 లక్షలు ఉంటుందని బాధితులు తెలిపారు. గ్రామంలో విచ్చలవిడిగా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని బాధితులు తెలుపుతున్నారు. గొర్రె పిల్లలు పెరిగి ఆర్థికంగా బలపడతాయని ఆశించామని కుక్కల విహారంతో తమ గొర్రెపిల్లలు చనిపోయి తీవ్రంగా నష్టపోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. గ్రామంలో కుక్కల స్వైర విహారాన్ని అరికట్టి, కుక్కల దాడిలో తమ గొర్రెపిల్లలను కోల్పోయిన గొర్రెల కాపరులను ప్రభుత్వం ఆదుకోవాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కోటరాము కోరారు.



కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రె పిల్లలు

# మతసామరస్యానికి ప్రతీకగా పండుగలు నిర్వహించుకోవాలి

## -కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, జూన్17, ప్రభాతవార్త:** మత సామరస్యానికి ప్రతీకగా పండుగలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తి నియోజకవర్గంలోని మండలాల్లో, గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక నమాజ్ ఉద్-ఉల్-అజహా నమాజ్‌ను ఈద్గాలో చదివారు. కల్వకుర్తి పట్టణంలోని ముస్లిం సోదరులకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, కల్వకుర్తి మున్సిపల్ ఛైర్మన్ ఎడ్మ సత్యం, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, మాజీ సర్పంచ్ సుదర్శన్‌రెడ్డిలు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కుల, మత బేదాలు లేకుండా శాంతియుత వాతావరణంలో పండుగలు నిర్వహించుకొని శాంతిని నెలకొల్పలాన్నారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగ నిలుస్తుందని, ముస్లిం సోదరులకు పండగకు ఎవ్వరు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్ధని సూచించారు. ఈద్గాలు, మసీద్‌ల వద్ధ ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తులు నిర్వహించి పండుగ వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.

## ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్17 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్‌లో ముస్లింలు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధల మధ్య సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీపురం రోడ్డున గల ఈద్గా వద్ద ముస్లింలు ఈదుల్ అజహా ప్రత్యేక నమాజును నిర్వహించుకున్నారు. బక్రీద్ పండుగ ప్రాముఖ్యతను జామియా నిజామియాకు చెందిన అలీం, జామియా మస్జిద్ ఖాతీబ్ హాఫీజ్ షాకీర్ సిద్ధిక్, హఫీజ్ మహబూబ్‌అలీలు వివరించారు. బక్రీద్ ముఖ్యతను ప్రవక్త ఇబ్రహీం అలైహిసలాం త్యాగ నిరతికి ప్రతీకగా నిలుస్తుందని వివరించారు. ఖుర్బానీ స్థోమత కలిగిన ప్రతి ఒక్కరిపై ఖచ్చి తంగా ఇవ్వాలని ఖురాన్ చెబుతుందన్నారు. 7 తులాల బంగారం, 52 తులాల వెండి లేదా డబ్బు కలిగిన వారు ఖచ్చితంగా ఖుర్బానీ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఇస్లాం ధర్మాన్ని ఆచరిస్తున్న వారు మత పెద్దలను నేరుగా సంప్రదించాలని, సమస్యలకు పరిష్కార మార్గాలను కనుగొనాలని సూచిం చారు. మొబైల్ రంగం అందుబాటులోకి రావడంతో ప్రతి ఒక్కరు దీనిని అనుసరించడం వల్ల తప్పులు



నమాజ్ చదువుతున్న ముస్లిం సోదరులు



ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి

చేస్తున్నారని, అలాంటి వారిని అలా ఎప్పుడు క్షమించదన్నారు. ఖురాన్ హదీస్‌లను ఏళ్ల తరబడి అధ్యయనం చేసిన అలీమ్‌లు, మౌల్వీలను సంప్రదిస్తే వారు షరియత్‌కు అనుగుణంగా సమాధానం చెబుతారన్నారు. ఇస్లాం ధర్మం చూపిన మార్గాన్ని సన్మార్గంలో అనుసరించినప్పుడు అది దేవుడుచూపిన మార్గం అవుతుందన్నారు. త్యాగాలకు ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను ప్రతి ఒక్కరు సూక్ష్మంగా తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. అనంతరం హాఫీస్ మొహమ్మద్ అన్వర్ ఉల్ హక్ నక్ష్ బంది నిజామి ఈదుల్ అజహా నమాజ్ చదివించి ఖుద్బాను బోధించారు. అనంతరం వక్ఫ్ కాంప్లెక్స్ భవన నిర్మాణ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాఖాన్ ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డితో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ముస్లిం సోదరులు, మైనార్టీ సోదరులు తదితరులు ఉన్నారు.

# రుణమాఫీ అమలు చేయాలని మంత్రికి రైతులకు వినతి

**ఆంధ్రాలోని బ్యాంకులో ఉన్న రైతుల రుణాలకు రుణమాఫీని అమలు చేయాలని మంత్రి జూపల్లిని కలిసిన అలంపూర్ నియోజకవర్గ రైతులు**

**ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని మంత్రి రైతులకు హామీ**



రైతులకు రుణమాఫీ అమలు చేయాలని మంత్రికి వినతి పత్రం ఇస్తున్న రైతులు

**ఇటిక్యాల,జూన్17 ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్రం నుండి అలంపూర్ నియోజకవర్గానికి చెందిన రైతులకు ఆంధ్రాలోని కర్నూలులోని బ్యాంకులలో రుణాలు తీసుకుని బ్యాంకులకు వడ్డీ అసలు చెల్లిస్తూ అలాగే ప్రతి సంవత్సరం రెన్యువల్ చేసుకుంటున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15లోగా రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసేందుకు చర్యలు తీసుకుంటుండగా మాకు కూడా రుణమాఫీ అమలు చేయాలని సోమవారం మంత్రి జూపల్లి కృష్ణారావును హైదరాబాద్‌లో ఆయన కార్యాలయంలో పల్లెపాడు శంకర్‌రెడ్డి, ఆత్మలింగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శ్రీరాములు ఆధ్వర్యంలో పలువురు రైతులు కలిసి మంత్రికి వినతి పత్రం ఇచ్చారు. వినతి పత్రంలో ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పటి నుండి అలంపూర్ నియోజకవర్గం ఆయా మండలాలకు చెందిన రైతులు నియోజకవర్గానికిదగ్గరలో ఉన్న కర్నూలులోని ఆయా బ్యాంకులలో పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా రుణాలు తీసుకుని సంవత్సరం ఆ రుణాన్ని రెన్యువల్ చేసుకుంటున్నామని రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15లోగా రైతులకు 2 లక్షలరుణమాఫీ అమలు చేసేందుకు నిర్ణయించగా ఆంధ్ర ప్రాంతంలోని బ్యాంకులలోఉన్న అలంపూర్ నియోజకవర్గానికి చెందిన రైతుల రుణ మాఫీని కూడా అమలు చేసి ఆదుకోవాలని వినతి పత్రంలో వివరించారు. ఈ సందర్భంగా రైతులిచ్చిన వినతి పత్రంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందిస్తూ మంత్రివర్గ భేటీ జరుగుతుందని మీరు ఇచ్చిన వినతి పత్రాన్ని సీఎం దృష్టికి తీసుకుపోయి ఆంధ్రాలోని బ్యాంకులలో ఉన్న అలంపూర్ రైతుల రుణాల మాఫీని అమలు చేసేందుకు ప్రభు త్వం కృషి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు.

# రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ఒకేసారి చేయాలి

## బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకెపోగు రాంబాబు



రైతులతో కలిసి మాట్లాడుతున్న బిఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు

**ఇటిక్యాల,జూన్17 ప్రభాతవార్త:** బ్యాంకులలో వ్యవసాయం కోసం తీసుకున్న రైతులకు చెందిన రుణమాఫీని ఒకేసారి ప్రభుత్వం రూ. 2లక్షల రుణ మాఫీని చేయాలని అలాగే పెండింగ్ రుణాలను పరిష్కరించాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకోపోగు రాంబాబు అన్నారు. సోమవారం మండల పరిధిలోని మొగలిరావుల్ చెరువు గ్రామ శివారులో వ్యవసాయ రైతులను కలిశారు. రుణమాఫీపై రైతులు పడుతున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయాంలో 2015 ఏప్రిల్ 1 నుండి 2018 డిసెంబర్ 11 సంవత్సరాల మధ్య కాలంలో ఏడాదికి రూ. 25 వేలు నిర్ణయించి నాలుగేళ్లలో రూ. లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పడంతో రూ. 25 వేల నుండి రూ. 80 వేలకు పైగా రుణం తీసుకున్న రైతులతో పాటుగా కొంతమంది పేద వ్యవసాయ రైతులు అర్హులు కాలేదని అలాంటి వారికి రుణమాఫీ అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీని కారణంగా రాష్ట్రంలో రూ. 8,500 కోట్ల రుణాలు పెండింగ్‌లో ఉన్నాయని పెండింగ్‌లో ఉన్న రుణాలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలన్నారు. అలా చేయలేని పక్షంలో పేద వ్యవసాయ రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశాలున్నాయని పెండింగ్‌లో ఉన్న రుణాలను పరిష్కరించిన తర్వాతే 2018 డిసెంబర్ 12 నుండి 2023 డిసెంబర్ 9వ తేదీని కటాఫ్‌గా నిర్ణయించాలన్నారు. అదే విధంగా రుణమాఫీని విడతల వారిగా కాకుండా ఒకేసారి మాఫీ చేయాలని పట్టాదారు పాస్‌పుస్తకం ఉన్న ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ చేసే విధంగా ప్రణాళికలను రూపొందించాలన్నారు. కొంతమంది రైతులకు మాత్రమే పిఎం కిసాన్ నిధులు అందుతున్నాయని, ఆ నిధులతో సంబంధం లేకుండా రైతులకు రూ. 2లక్షల వరకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట మండల నాయకులు బీసన్న, రైతులు స్వామిదాసు, రవి, శేఖర్ తదితరులు ఉన్నారు.

# బిసి కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**ఓటర్ల జాబితా ఆధారంగా చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తాం : బిసి సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్‌సాగర్**



మాట్లాడుతున్న శ్రీనివాస్ సాగర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 17 ప్రభాతవార్త:** బిసి సమాజ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో బిసి సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్‌సాగర్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ కులగణన చేపట్టి బిసిల లెక్కలు తేల్చిన తర్వాత వాటికనుగుణంగా రిజర్వేషన్లు అమలుచేసి ఎన్నికలకు వెళ్తామని కామారెడ్డి సభలో బిసి డిక్లరేషన్‌ను ప్రకటించి నేడు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు, బిసి రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు ఓటర్ల జాబితా ఆధారంగా సర్వే చేసి రిజర్వేషన్లు అమలు చేస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. సమయం లేదని, కుల గణనను చేయడానికి ఎక్కువ సమయం పడుతుందని తద్వారా ఎన్నికలకు ఆలస్యం జరుగుతుందనే ఉద్దేశంతో కులగణనను కాస్త ఓటర్ల జాబితా ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలకు వెళ్లాలని ఆలోచించడం మానుకోవాలని తెలియజేస్తూ లేనిపక్షంలో బిసి సమాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కుల సంఘాలు, ప్రజా సంఘాలతో కలిపి ఉద్యమాలు చేసేందుకు వెనుకడుగు వేసేది లేదని ఆయన అన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మికాంత్, జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, నాయిబ్రాహ్మణ సంఘం రాష్ట్రనాయకులు డికెనాయి, బిసి సమాజ్ కో కన్వీనర్ సవారి సత్యం, బిసి సమాజ్ దేవరకద్ర నియోజకవర్గ కన్వీనర్ బి.శేఖర్, బిసి సమాజ్ నాయకులు జంగం విశ్వనాథ్ పాల్గొన్నారు.

# జోగులాంబ ఎస్పీగా శ్రీనివాసరావు



**గద్వాల ప్రతినిధి, జూన్ 17, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల ఎస్పీగా టి శ్రీనివాసరావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ ఎస్పీగా పని చేస్తున్న రితిరాజు ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. అయితే బాలానగర్ జోన్ డీసీపీగా పని చేస్తున్న శ్రీనివాసరావును జోగులాంబ గద్వాల ఎస్పీగా బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీగా జనాకీ దరావత్‌ను నియమించినట్లు తెలుస్తున్నది. అయితే అధికారికంగా వెలువడాల్సి ఉన్నది.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, జూన్ 17 ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన నార్లకంటి పాండు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని కుప్పగండ్ల సగర సంఘం సభ్యులు పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా నార్లకంటి సత్యం రూ.5 వేలు, కల్వకుర్తి పట్టణానికి చెందిన వావిలాల గజ్జలయ్య రూ.3వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి భార్యకు అందించారు. మృతుడి కుటుంబానికి సగర సంఘం ఆధ్వర్యంలో అన్ని విధాల అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో సగర సంఘం ఆలేటి నారాయణసాగర్, వెంకట్‌సాగర్, మెరుగు శ్రీనివాస్, బకారం రాజు, జంగయ్య, రాఘవేందర్ ఉన్నారు.

# బిజెపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న బిజెపి కార్యకర్తలు

**మహ్మదాబాద్,జూన్17 ప్రభాతవార్త:** మహ్మదాబాద్ మండల కేంద్రానికి చెందిన బిజెపి కార్యకర్త కురువ వెంకటయ్య కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి, సేవారత్న అవార్డు గ్రహీత వెన్నఈశ్వరప్ప అందుబాటులో లేనందున కార్యకర్తలచే అంత్యక్రియల ఖర్చులకై రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో బిజెపి మండలఅధ్యక్షులు కురువ కృష్ణ, కాశీనాథ్, పవన్‌కుమార్, చెన్నెలివెంకట్, గూళ్ళ సత్యయ్య, టప్పరఘు, చింతకింది అంజి తదితరులు పాల్గొన్నారు.

# భీమా కాలువలో జమ్ము గడ్డి తొలగించాలి



**వీపనగండ్ల జూన్ 17 ప్రభాతవార్త:** భీమా కాలువ పూడికతీత, జమ్ము గడ్డి పన్నును వెంటనే చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, గోపాల్‌కృష్ణ, వంక గోపాల్ కోరారు. పానగల్ మండలం కేతేపల్లి, చిక్కేపల్లి,తెల్లరాల్లపల్లి, వీపనగండ్ల మండలం వల్లభాపురం వయా తూముకుంట బొల్లారం మీదుగా వెళ్లే భీమా కాలువను పరిశీలించారు. బొల్లారంలో మాట్లాడారు. కాలువలో జమ్ము పెరిగి, మట్టి పూడిందని వర్షాకాలంలో నీళ్లు వదిలితే ముందుకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. కాలువ చివరి భూములకు నీళ్ళ వెళ్ళటం కష్టమవుతుందన్నారు. ఎండాకాలంలో నే కాలువలో జమ్ము పూడికను తొలగించాల్సి ఉండగా పనులు చేయలేదన్నారు. దీనివల్ల ఖరీఫ్లో కాలువ నీళ్లు పారక రైతులు ఇబ్బంది ఎదుర్కొని ప్రమాదం ఉందన్నారు. ఏల్ల కింద తవ్విన కాలువలో లైనింగ్ పనులు కూడా చేయలేదని విమర్శించారు.పలుచోట్ల కాలువ కూడా దెబ్బతింది అన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి స్పందించి కాల్వలో జమ్ము, బురద తొలగింపు లైనింగ్ పనులను వెంటనే చేపట్టేందుకు భీమా ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించాలని కోరారు. జిల్లా కలెక్టర్, భీమా అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు.స్పందించకుంటే రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు జయ రమేష్, సిపిఐ పానుగల్ మండల కార్యదర్శి డంగు కురుమయ్య, మాజీ వార్డు సభ్యుడు పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వేలాడుతున్న విద్యుత్ తీగలు

- ◆భయాందోళనకు గురవుతున్న రైతులు
- ◆సరిచేయాలని అధికారులకు వేడుకోలు



**రాజాపూర్,జూన్ 17 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల కేంద్రం నుండి మల్లేపల్లి రోడ్డులో గల పౌల్ట్రీ ఫాం సమీపంలో విద్యుత్ తీగలు వేలాడుతూ నరకంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రెండు నెలల నుంచి ఇదే పరిస్థితి ఉందని, విద్యుత్ తీగలు చేతికి అందేంత ఎత్తులో వేలాడుతుండడంతో వారం రోజుల క్రితం ఇద్దరు రైతులకు విద్యుత్ షాక్ తగిలిందని వారు పేర్కొన్నారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని రైతులు కోరుతున్నారు.

**ప్రాణాపాయం నుండి బయటపడ్డాం..**

**కుమ్మరి మల్లయ్య, రైతు రాజాపూర్**



వేలాడుతున్న విద్యుత్ తీగలను గమనించకపోవడంతో గత వారం కిందట ట్రాక్టర్‌తో పొలాన్ని చదును చేసేందుకు వచ్చిన రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన తక్కెనపల్లి నందు, తక్కెనపల్లి శ్రీకాంత్‌లకు విద్యుత్ షాక్ తగిలింది. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో తమ ప్రాణాలను బిక్కు బిక్కుమంటూ గడుపుతున్నాం. పనుల నిమిత్తం వ్యవసాయ పొలానికి వెళ్లాల్సి వస్తే ఆ దారి గుండా వెళ్లేందుకు జంకుతున్నాం. సంబంధిత విద్యుత్ అధికారులు చొరవ తీసుకుని వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని కోరుతున్నాం.



నియామకపత్రం అందిస్తున్న దృశ్యం

## బిఎస్‌పి నియోజకవర్గ ఇన్‌చార్జిగా పచ్చిమట్ల రవీందర్‌గౌడ్

**హుస్నాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** బహుజన్ సమాజ్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పట్టణానికి చెందిన బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కోఆర్డినేటర్, రైతు ఐక్యత సంఘం నాయకులు, గీత కార్మిక రాష్ట్ర కమిటీ సభ్యులు, కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పచ్చిమట్ల రవీందర్‌ను నియమిస్తూ ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు కె.ఓంప్రకాష్ ఉత్తర్వులు జారీచేశారు. ఉత్తర్వులను సోమవారం హుస్నాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రవీందర్‌కు అందజేశారు.

## పిఎం కిసాన్ సమాన్ నిధి కొందరికేనా..?

**-ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్**



మాట్లాడుతున్న పుర్ర ప్రభాకర్

**కొల్చారం, జూన్ 17 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా కొంతమంది రైతులకు మాత్రమే ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్ అన్నారు. సోమవారం సంగాయిపేట గ్రామంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం తీసుకు వచ్చిందని, పట్టా భూములు ఉన్న రైతులకు భూమి విస్తీర్ణంతో సంబంధం లేకుండా ఏడాదికి రూ. 6 వేల అందజేస్తుందని, ఫిబ్రవరి, 2019 నాటికి పట్టాలు పొందిన అర్హులైన రైతులకు మాత్రమే పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వర్తిస్తుందని అన్నారు. తరువాత పట్టాలు పొందిన రైతులకు మాత్రం ఈ పథకం ద్వారా లబ్ధిపొందే అవకాశంలేకుండాపోయిందని, మూడవసారి కేంద్రంలో అధికారంలోకివచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఈ సారైనా నిబంధనల్లో మార్పులు చేసి అర్హులైన వారిని గుర్తించి పీఎం కిసాన్ సమ్మాన్ నిధులు వచ్చేవిధంగా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నారు.

## కొల్చారం మండలంలో స్వచ్ఛందంగా బంద్



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**కొల్చారం, జూన్ 17 ప్రభాతవార్త:** బక్రీద్ పండుగ సందర్భంగా రెండు రోజుల క్రితం మెదక్‌పట్టణంలో ఆవులను తరలిస్తున్న సందర్భంలో బీజేపీ, బీజేవైఎం, హిందూవాహిని, గోరక్షక్ నాయకులు ఆవులు ఉన్న వాహనాన్ని అడ్డుకోవడం జరిగింది. అందుకుగాను కొందరు వ్యక్తులు బీజేపీ, గోరక్షక్ నాయకులపై కత్తులతో దాడిచేయడం జరిగింది. ఈ విషయంపై ఆదివారం మెదక్ పట్టణాన్ని స్వచ్ఛందంగా బంద్ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కనుసైగల్లో మెదక్ పోలీసులు ఒక వర్గంవారికి వత్తాసు పలుకుతూ మరొక వర్గం వారిని అరెస్టు చేయడం జరిగింది. ఈ విషయమై బీజేపీ మెదక్ జిలాలనఅధ్యక్షులు, ఇతర నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. ఈ అక్రమ అరెస్టులకు నిరసనగా సోమవారం మెదక్ జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రకటించడం జరిగింది. ఇందులో భాగంగా కొల్చారం మండలంలో స్వచ్ఛందంగా బంద్ చేయడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు చింతల యాదగిరి, ప్రధాన కార్యదర్శి పాల్వంచ రాజేందర్‌గౌడ్, బూత్ అధ్యక్షులు సంతోష్, వెంచర్ల శేఖర్ యాదవ్, నర్సాపూర్ సోషల్ మీడియా కో కన్వీనర్ దుర్గాప్రసాద్, బీజేపీ నాయకులు వర్కల చంద్రశేఖర్, గుండు నాని, పగుడాల రఘువీర్, చిట్యాల కృష్ణ, సాయిని గోపాల్, బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.

## రంగంపేటలో సంపూర్ణ బంద్



బంద్‌తో మూసి ఉంచిన దుకాణ సముదాయాలు

**కొల్చారం, జూన్ 17 ప్రభాతవార్త:** బక్రీద్ పండుగ సందర్భంగా మెదక్ పట్టణంలో ఆవులను తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకున్న బీజేపీ, బీజేవైఎం నాయకులపై కొందరు వ్యక్తులు కత్తులతో దాడి చేయడాన్ని నిరసిస్తూ సోమవారం మండలంలోని వాణిజ్య కేంద్రం రంగంపేటలో సంపూర్ణ బంద్ పాటించారు. హిందూ పరిషత్, బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కత్తులతో దాడి చేసిన వారిని శిక్షించకుండా పోలీసులు తమ నాయకులను అరెస్టు చేయడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టు చేసినవారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**పాపన్నపేటలో...**

**పాపన్నపేట, జూన్ 17, ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ జిల్లా అధిష్టానం అదేశాల మేరకు సోమవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో నిర్వహించిన బంద్ విజయవంతం అయింది. మెదక్ పట్టణంలో జరిగిన మత ఘర్షణల నేపద్యంలో బిజెపి నాయకులను ఆరెస్టు చేయడాన్ని నిరిసిస్తూ బిజెపి బంద్‌కు పిలుపునిచ్చింది. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బికొండ రాములు, నాయకులు శ్రీరాం, నరేశ్, దుర్గా ప్రసాద్, ఆకలు సుధాకర్, ఇమ్మానియేల్, ప్రకాష్‌నాయక్, సుంకరి కిష్టయ్య, భజరంగదళ్ అధ్యక్షులు కృష్ణ, నాయకులు బోక్కల బాగేస్ తదితరులు పాల్గొన్నారు.
దళితులపై దాడులు చేస్తే సహించేది లేదు

## దళితులపై దాడిచేస్తే సహించేదిలేదు

**సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు**

**నర్సాపూర్ జూన్ 17. ప్రభాతవార్త :** దళితులపై దాడులు చేస్తే సహించేదిలేదని సిపిఎం నర్సాపూర్‌డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు అన్నారు. ఆదివారం నర్సాపూర్ మండలం మహ్మదాబాద్ గ్రామానికి చెందిన దళిత కులానికి చెందిన నల్గొండ పెంటయ్య, కృష్ణపై గౌడ కులస్తులు దాడి చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి ఏళ్లు గడుస్తున్నా నేటికి దళితులపై దాడులు జరగడం సిగ్గుచేటని అన్నారు. పెంటయ్య, కృష్ణలు గ్రామం చివరలో పశువులు చనిపోతే చర్మం వలిచి వేసె స్థలంలో ముళ్ళ పొదలు కొట్టి వేయడానికి వెళ్ళారని తెలిపారు. ఈముళ్ల పొదలు కొట్టి వేస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన నలుగురు గౌడ కులస్తులు అక్కడికి వచ్చి ఈ జాగా మాది అంటు కులం పేరుతో దూషిస్తూ కర్రలతో దాడుల చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. దళితులపై ఈ విధంగా దూషిస్తు దాడులుచేయడం దారుణమన్నారు. దళితులపై దాడులు చేసిన వ్యక్తుల పై నర్సాపూర్‌పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ మేరకు అధికారులు స్పందించి వెంటనే దాడులకు పాల్పడిన వ్యక్తులపై ఎస్సీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఫిర్యాధు చేసిన వారిలో పెంటయ్య, కృష్ణ, సాయులు, కుమార్, రవి, లింగం, గోపాల్, నర్సయ్య తదితతరులున్నారు.

# మాదిగాలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**నారాయణఖేడ్, జూన్ 17 ప్రభాతవార్త:**

జనాబా దామాషా ప్రకారం మాదిగా కులాలకు 12 శాతం రిజర్వేషన్స్ కల్పించాలని డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి నారాయణ ఖేడ్‌లోని మాదిగవాడలో మాదిగ జనసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ మాదిగాలకు 12 శాతం రిజర్వేషన్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ జనసభ నిర్వహిస్తున్నామన్నారు. నారాయణఖేడ్‌లో మాదిగా జేఏసీ ఇన్‌ఛార్జి పగడిపల్లి రమేష్ ఆధ్వర్యంలో మాదిగా జనసభ ఏర్పాటుచేశారు. మాదిగాలకు జనాభ ప్రాతిపదికన 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఉమ్మడి రిజర్వేషన్‌లో భాగంగా మాదిగాలకు 7 శాతం ఇస్తే మాదిగాలు తీవ్రంగా నష్టపోతారని గడిచినకాలంలో మాదిగాలు రాష్ట్రంలో అతిపెద్దకులంగా అవతరించిందని జనాభా దామాషా ప్రకారం మాదిగాలకు 12శాతం రిజర్వేషన్ కల్పించే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతేనని ఆయన అన్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం 100రోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెడతామని బిజేపీ ప్రభుత్వం అప్పట్లో హామిఇచ్చిందన్నారు.

**రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి**




మాట్లాడుతున్న పిడమర్తి రవి

ఇచ్చిన హామిని పది సంవత్సరాలుగా తుంగలో తొక్కిందన్నారు.

మరోమారు మోడి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై కాలయాపన చేసేందుకు మాదిగలను ఓటుబ్యాంకుగా మాత్రమే వాడుకునే స్పష్టమైన ఉద్దేశంతో మరో కమిటీ వేసిదన్నారు. మాదిగలు ఉమ్మడి మెదక్‌జిల్లాలో అత్యదికంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మాదిగ జెఎసి అధ్యక్షులు జె.రవికిరణ్, నాయకులు మనోహర్, న్యాయవాది అలిగే జీవన్‌కుమార్, తాజా మాజీ సర్పంచ్ ప్రసాద్, సాయిలు, ఏసుదాస్ టీచర్, మాదిగా జేఏసీయువజన నాయకులు సుకుమార్, తుకారాం, దుర్గయ్య, నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మాదిగా యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితుడికి అందజేత

**హుస్నాబాద్, జూన్ 17, ప్రభాతవార్త :** హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన ఇసంపల్లి తిరుపతి(బిసి సంక్షేమ సంఘం సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి)తో పాటు అదే గ్రామానికి చెందిన తాడిశెట్టి శ్రీకృష్ణ సోమవారం ద్విచక్రవాహనంపై హుస్నాబాద్ వెళ్తున్న తరుణంలో పందిల్ల గ్రామంలో వారికి దొరికిన స్మార్ట్ ఫోన్(ఒప్పో)ను హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో అందజేసి నిజాయతీ చాటుకున్నారు. ఫోన్ నంబర్ల ఆధారంగా సెల్‌ఫోన్ నంగునూర్ మండలం బద్దిపడిగ గ్రామానికి చెందిన బానోత్ కుమార్‌ది అని గుర్తించిన పోలీసులు బాధితుడిని పిలిపించి హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ అందజేశారు. నిజాయతీ చాటుకున్న తిరుపతి, శ్రీకృష్ణలను పోలీసులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**సంగారెడ్డి టౌన్, జూన్ 17, ప్రభాతవార్త:** పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సోమారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం సోమవారంతో 48 మార్లు పూర్తి చేసుకుంది. ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుంచి గర్భిణీలు, మహిళలు, పేదలు వస్తూ ఉంటారని, వారు భోజనానికి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పిఎంకె ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగుల కొరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం కొనసాగిస్తామని ఫౌండేషన్ బాధ్యులు వివరించారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు పట్నం రవితేజ, పిఎంకె యువసే నాయకులు, పిఎంకె ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్ధిక సహాయం అందజేత

**నర్సాపూర్, జూన్ 17, ప్రభాతవార్త :** శివ్వంపేటకు చెందిన కుంట మహేశ్‌కు కాలుకు దెబ్బతగలడంతో వారి కుటుంబాన్ని జడ్‌పిటీసి పబ్బా మహేశ్‌గుప్త పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ పద్మావెంకటేశ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్దగల్ల లక్ష్మి నర్సయ్య, వార్డు సభ్యులు వంజరి కొండల్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా శివ్వంపేట మండలంలోని వెంకాయతండాలోని బాణావత్ నర్సింగ్ భార్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పబ్బా మహేశ్‌గుప్త ఆ కుటుంబాన్ని పరామర్శించి రూ. 5 వేలు, నెలకు సరిపడా నిత్యావసర సరుకులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగీల ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యులు శ్రీను, గ్రామ కమిటీ అధ్యక్షులు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు నర్సాపూర్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నర్సాపూర్, జూన్ 17. ప్రభాతవార్త :** నేడు(మంగళవారం) నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కరెంటు సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు. నర్సాపూర్ మున్సిపల్ పరిధిలో మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంటు సరఫరా నిలిచిపోతుందని తెలిపారు. 33/11 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్న నేపద్యంలో కరెంటు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఈ అంతరాయం కలిగిస్తున్నామని ఆందుకు ప్రజలందరు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ రాజ్‌కుమార్ కోరారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు పంపిణీ

**చిన్నశంకరంపేట, జూన్ 17,ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం ఖాజాపూర్ తండాలోని ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం చాణక్య, అహిల్య ఉమెన్స్ ఫౌండేషన్ హైదరబాద్ వారి సహకారంతో సానీక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శివ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బ్యాగులు, పెన్సిళ్లు, రబ్బర్‌లను అందించాడు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. చాణక్య, మరియు అహిల్య ఫౌండేషన్ సభ్యులు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి భవిష్యత్తులో మరింత కృషి చేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అహిల్య ఫౌండేషన్ అధ్యక్షురాలు పూనం నోముల్ వార్, ఉపాధ్యక్షులు దత్తత్రేయ బెని,కోశాధికారి సురేష్ కుమార్ రాచకోండ, ఉపాధ్యక్షులు రాజేష్‌లు, అలాగే మానెగళ్ల భాస్కర్, సూర్య ప్రకాష్, రవి, మహేష్, భాను, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## కారు, బైక్ ఢీ..ఒకరికి తీవ్ర గాయాలు

**కొల్చారం, జూన్ 17 ప్రభాతవార్త:**

ఎదురెదురుగా వస్తున్న కారు, బైక్ ఢీ కొన్న సంఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం మండల కేంద్రమైన కొల్చారం గ్రామ శివారులో మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై లోతువాగు మూల మలుపు వద్దచోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సంజీవులు తన బైక్‌పై హైదరాబాద్ వైపు వెళ్తుంగడా, రామచంద్రాపురం నుండి మెదక్ వైపు వస్తున్న కారు సంజీవులు బైక్‌ను ఢీ కొట్టడంతో సంజీవులుకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సంజీవులును 108లో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



మాజీ మంత్రి ఎం బాగారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

## మాజీ మంత్రి బాగారెడ్డికి ఘన నివాళులు

**జహీరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** మాజీ మంత్రి ఎం.బాగారెడ్డి జయంతి వేడుకలను సోమవారం పట్టణంలోని బాగారెడ్డి స్వగృహంలో అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని జాతీయ రహదారిపై గల బాగారెడ్డి చౌరస్తాలోని బాగారెడ్డి విగ్రహానికి బాగారెడ్డి తనయులు, మాజీ డిసిసిబి చైర్మన్ యం జైపాల్‌రెడ్డి, బిజెపి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వగృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో న్యాల్‌కల్ మండల మాజీ జడ్పీటిసి సభ్యులు శివాజీపాటిల్, నాయకులు చంద్రకాంత్, ఎం బుచ్చిరెడ్డి, ఎం పాండురంగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అఫ్సర్ దిల్‌దార్, నరసింహారెడ్డి, శంకర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

**న్యాల్‌కల్, జూన్ 17, ప్రభాతవార్త:** మండలంలోని కల్బేమల్ గ్రామ తాజీ మాజీ సర్పంచ్, బిఆర్‌ఎస్ మండల కార్యదర్శి మహిపాల్ నాయనమ్మ జోగు మల్లమ్మ కానరాని లోకాలకు చేరిపోయినట్లు తెలుసున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సోమవారం గ్రామానికి చేరుకుని మల్లమ్మ పార్థీవ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డు సభ్యులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విజన్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**నర్సాపూర్, జూన్ 17, ప్రభాతవార్త :** పట్టణంలోని విజన్ ఓల్డ్‌ఏజ్ హోంలో సోమవారం దాతలు వృద్ధులకు అన్నదానం నిర్వమించారు. మండల పరిదిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన వాల్దాస్ అశ్వినిరాజుగౌడ్ తల్లి మెదక్ యాదమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈ విజనన ఓల్డేజ్ హోంలో వృద్ధులకు అన్నదానం నిర్వమించి బోజనాలు పెట్టం జరిగింది. అలాగే రెడ్డిపల్లి మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ బిజి సెల్ మండల అధనయోఉలు అశోక్‌గౌడ్ వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విజన్ ఓల్డేజ్‌హోం నిర్వాహకురాలు అభర్ణ మాట్లాడుతూ ఈ హోంలో ఉన్న వృద్ధులకు ఆకలి తీనక్చడానికి ముందుకు వచ్చ ఆకలీ తీరుస్తున్న దాతలకు కృతజనఒతలు తెలియజేవారు. ఈకార్యక్రమంలో విజన్ ఓల్డేజ్ హోం నిర్వాహకులరాలు అబక్కసుధాకర్‌రెడ్డి, యోగా గురూజి సురేందర్ గురూజీ, సిబ్బంది, దాతలు అశ్వినరాజుగౌడ్, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

## బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

**పటాన్‌చెరు, జూన్ 17,ప్రభాతవార్త:**

త్యాగానికి చిహ్నామైన బక్రీద్‌పండుగ సందర్భంగా ముస్లింలకు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియచేశారు. బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ముస్లీంలు ఎంతో భక్తి శ్రద్దలతో జరుపుకునే పండుగలలో ఈ బక్రిద్ పండుగ ఒకటని అన్నారు. ఈ పండుగ త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బక్రిద్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.



ముస్లింలతో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

# మెదక్ అల్లర్లను అదుపుచేయడంలో కీలకంగా వ్యవహరించిన పోలీసులు

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 17 ప్రభాతవార్త:**

మెదక్ అల్లర్లను అదుపుచేయడంలో పోలీసులు కీలకంగా వ్యవహరించారని మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, న్యాయవాది జీవన్‌రావు పేర్కొన్నారు. సోమవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా ఉన్న మెదక్ ప్రాంతంలో 20 ఏళ్ల తర్వాత మళ్లీ ఘర్షణలు చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు. కుల మతాలకు అతీతంగా సోదరభావంతో ఉండే ఈ ప్రాంతంలో కొందరి స్వార్థం వల్ల అల్లర్లు జరిగాయన్నారు. రాజకీయాలకు యువత బలికావొద్దని సూచించారు. అల్లర్లలో గాయపడిన ఇరువర్గాల బాధితులను మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పరామర్శించారన్నారు. గాయపడి చికిత్స పొందుతున్నవారికి వైద్య ఖర్చులు భరిస్తామని భరోసా ఇచ్చారని తెలిపారు. శాంతి భద్రతలను కట్టుదిట్టం చేయాలని పోలీసులను ఆదేశించడం జరిగిందన్నారు. మెదక్‌లోని పరిస్థితులను అదుపులోకి తీసుకురావడంలో పోలీసులు కీలక పాత్ర వ్యవహరించారని తెలిపారు. బాధ్యులపై పోలీసు విచారణ నిష్పక్షపాతంగా జరగాలని చెప్పారు. కొందరు స్వార్థ

**మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, న్యాయవాది జీవన్‌రావు**



మాట్లాడుతున్న చంద్రపాల్, జీవన్‌రావు

రాజకీయ నాయకులు వారి స్వలాభం కోసం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు చేయడం సిగ్గుచేటు చర్యగా భావిస్తున్నట్లు తెలిపారు. అయితే కొందరు రాజకీయ నాయకులు పోలీసులను నిందితులుగా మాట్లాడటం సరికాదన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న పోలీసులపై విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని అభిప్రాయపడ్డారు. అల్లర్ల వెనుక ఎవరున్నా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నామన్నారు.

మెదక్‌లో శాంతి భద్రతలను కట్టుదిట్టం చేయడం పట్ల ఎమ్మెల్యే రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ సమీయొద్దీన్, నాయకులు బొజ్జ పవన్, గంగాధర్, శాంసన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



జహీరాబాద్ ఈద్గా వద్ద ప్రార్తనలు చేస్తున్న ముస్లిం సోదరులు

## ఘనంగా బక్రీద్ వేడుకలు

**-శుభాకాంక్షలు తెలిపిన ఎంపి శెట్కార్**

**జహీరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** బక్రీద్ పండగను జహీరాబాద్ పట్టణంతోపాటు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లోని గ్రామాల్లో ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈద్గావద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జహీరాబాద్‌లోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రార్థనలో ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్, మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ ఆగమ చంద్రశేఖర్, ఎఫ్‌డిసి చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి పాల్గొని ముస్లింలకు ఈద్ ముబారక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ టిఎస్ ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, కాంగ్రెస్ నాయకులు ఎంజీ రాములు యాదవ్, కండెం నర్సింలు, ఎండ లుక్మాన్, ఎండి ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ : కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, జూన్ 17, ప్రభాతవార్త:** త్యాగానికి, విశ్వాసానికి ప్రతీక బక్రీద్ పండగ అనికార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ అన్నారు. రామచంద్రాపురంలోని సోమవారం ఈద్గావద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలకు కార్పొరేటర్ పుష్పనగేష్ ఈద్ ముబాక్ తెలిపారు.

**పుల్కల్ మండలంలో...**

మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లింలు సోమవారం బక్రీద్ పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గ్రామాల్లోని ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేసుకుని త్యాగానికి ప్రతీకగా నిలిచే పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**ముస్లింలకు ఎఫ్‌డిసి చైర్మన్ శుభాకాంక్షలు**

బక్రీద్ పండగను పురష్కరించుకుని సోమవారం ఎఫ్‌డిసి చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. జహీరాబాద్ పట్టణంలోని ఈద్గా వద్ద నిర్వహించిన ప్రార్థనలో చైర్మన్ గిరిధర్‌రెడ్డి పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.

**చౌటకూరులో...**



చౌటకూరులో ఈద్గా వద్ద నమాజ్ చేస్తున్న ముస్లింలు

**చౌటకూరు, జూన్ 17, ప్రభాతవార్త :** మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో సోమవారం బక్రీద్ పండగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్ద మతపెద్దల ఆధ్వర్యంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు, మత బోధనలు చేశారు. ఒకరితో మరొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలిపారు. శివంపేట గ్రామంలో ఉదయం 8 గటలకు ముస్లింలు బక్రీద్ పండగను పురస్కరించుకుని డప్పు చప్పుళ్ళ మధ్య దీపిక వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

**నాగల్‌గిద్ద మండలంలో...**



ఏస్గిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

**నాగల్‌గిద్ద, జూన్ 17, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం బక్రీద్ పండగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాలవద్ద ప్రత్యేక ప్రార్థనలుచేసి ఒకరికొకరు ఈద్‌ముబారక్ తెలుసుకున్నారు.

**అల్లాదుర్గం మండలంలో...**



అల్లాదుర్గంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

**అల్లాదుర్గం, జూన్ 17, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు గడిపెద్దాపూర్, ముస్లాపూర్, చేవెళ్ల, మాందాపూర్, చిల్వర్ గ్రామాల్లో సోమవారం బక్రీద్ పండగు ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. త్యాగానికి బక్రీద్ ప్రతిరూపమి ముస్లిం మతపెద్దలు గుర్తు చేశారు. ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి డప్పు చప్పుళ్లతో ఈద్గా వద్దకు చేరుకుని సామూహికంగా ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ తెలుసుకున్నారు.

**పాపన్నపేట మండలంలో...**

**పాపన్నపేట, జూన్ 17, ప్రభాతవార్త:** మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లో సోమవారం ముస్లింలు బక్రీద్ పండగను ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని ఈద్గాల వద్దకు ముస్లింలు ర్యాలీగా చేరుకుని సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో హిందువు స్నేహితులు ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం సోదరులు హిందు సోదరులకు భోజనాలకు తమ ఇండ్లకు ఆహ్వానించారు.

## సిసి రోడ్డు పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**నర్సాపూర్, జూన్ 17, ప్రభాతవార్త :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో నడుస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ పరిశీలించారు. అలాగే డ్రైనేజీ పనులను ఆయన కౌన్సిలర్ సరితాఆంజనేయులుగౌడ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అశోక్‌గౌడ్ మాట్లాడుతూ సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు పంబళ్ళ బిక్షపతి, మున్సిఫల్ సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్